# "దైవం విశ్వజనీన సత్యం'

**30-10-2007, ఆంధ్రభూమి**

ఈ విశాలమైన ప్రపంచంలో ఎన్నో మతాలు, ఎన్నెన్నో మత విశ్వాసాలు. ఈ భూమిపై ఆదిమ మానవుడు ఆహార, శరీరావసరాల తదుపరి గుర్తించి తెలుసుకొన్నది మొట్టమొటి దైవముగురించి, ఆలోచనాపరంరలో మనిషి దైవశక్తిని, దైవ నిర్ణయాన్ని, దైవ నియంత్రణలను తెలుసుకోవడం ప్రారంభించాడు. మతం అంటే మనిషి నమ్మి ఆచరించేది. మతాలు వేరైనా దైవం మాత్రం ఒక్కటే. ఇలాంటి మత విశ్వాసాలలో హైందవులు కర్మ సిద్ధాంతాన్ని కనుగొన్నారు. ముస్లిం సోదరులు "అల్లా" వాక్కుగా కనుగొన్నారు. క్రైస్తవ సోదరులు క్రీస్తు ఆశీర్వాదములు కనుగొన్నారు.

అంటే మనిషఫి చేసే చర్యలే అతని జీవితాన్ని, అతగాడి వారసుల జీవితాన్ని నియం&రతించుచున్నది అన్నది యూనివర్సల్ ట్రూత్. భౌతిక శాస్త్ర సిద్ధాంతాలలో న్యూటన్ శాస్త్రజ్ఞుని నుండి నేటి భౌతిక శాస్త్రజ్ఞుల వరకు అంగీకరించినది చర&య – ప్రతిచర్య సిద్ధాంతం. మనిషి చేసే మంచి చర్య నుండి మంచి ఫలితం. మనిషి చేసే చెడు చర్య నుండి చెడు ఫలితం ప్రతిచర్యగా ఉద్భవిస్తుంది. దీనినే హైందవ జాతి కర్మ సిద్ధాంతంగా విశ్వసిస్తూ ఆచరిస్తూ ఉన్నది.

ఆశ్చర్యమైన అంశం ఏమిటంటే మనిషిలో ఈనాడు చాలా మార్పులు హైటెక్ స్థాయిలో చోటు చేసుకున్నాయి. "ధనం-ఆవసరం-అవకాశం" అనే ఈ మూడు అంశాలుకొంత మందిని ఉన్మాదులుగా మారుస్తున్నవి. ఏ పద్ధతి ఆచరించినా, ఎలా ఆలోచించినా ఎలా వ్యవహరించినా "తనకు లాభం" జరగలిఅనే తీరు ఈనాడు కొంతమమందిలో ప్రస్పుటం. అధికారం పరంగాను, అవకాశం పరంగాను తనకు ప్రాప్తించిన అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి అనేది ఈనాటి కొంత మంది యొక్క ఆలోచన, ఆచరణ. దీని వలన ఎదుటివారి ఏమైపోయినా తనకు అనవసరం. ఎంత మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయినా తనకు అనవసరం. ఒక కుటుంబంలోని వ్యక్తి లేదా వ్యక్తుల అకారణంగా ఒక వ్యకి&త కరాణంగా మరణిస్తే ఆ మొత్తం కుటుంబ సభ్యులు ఉసూరుమని రోధిస్తారు. ఈ రోధనే "ఉసురు" అనేబడే శక్తిగా రూపొంది, కారణభూతులైన అట్టి వ్యక్తి లేదా వ్యక్తులను వారి వారి వంశాలను వెంటాడి దహించి దహించి చివరికి మూడు తరం నాటికి బూడిద చేసేస్తుంది. పంచాంగకర్త అంటే నవగ్రహాల స్థితిని, ఉనికిని లోకానికి ఖచ్చితంగా, దోషాలు లేకుండా తెలియజేయాల్సిన బాధ్యతఅతనిది. ఒక దోషసహిత వివాహం మూర్తం వలన ఏర్పడిన మరణాలు, చెడుసంఘటనలు, కష్ట నష్టాల యొక్క పాపం అట్టి ముహూర్తాన్ని నిర్ణయించిన వారికి ప్రాప్తిస్తుంది. తన కారణంగా మరణించి రోగి తాలూకు బంధువుల రోధన ఉసురుగా రూపొంది ఆ వైద్యునికే ప్రాప్తిస్తుంది. తన అధికారదర్పం కారనంగా రోధించిన వ్యక్తుల ఉసురు ఆ అధికారి కాళ్ళ క్రిందకే చేరుతుంది. కాకపోతే తాత్కాలికంగా భోగభాగ్యాలు ఉంటాయి, అవి ఆనక కంటికి కనిపించకుండా మాయమైపోతాయి. వాదనలతోను తప్పుడు సాక్ష్యాలతోను ఒక దోషిని ఎవరైతే నిర్దోషిగా చట్టము ముందు నిరూపిస్తారో అట్టి వ్యకి&త భుజస్కందాలపైకి ఆ సదరు పాపం మొత్తం చేరిపోతుంది. ఆనగా అతగాడి వంశాలుభయకరమైన కర్మను అనుభవించక తప్పదు.

ఈ భూమిపై మనిషి అనుభవించే బాధలకు, కష్టాలకు అతగాడి లేక అతని ముందు తరాల వారి పాపపు చర్యలే తప్ప వేరు కాదు. ఒక కష్టం ఒక పాపపు చర్య వలన ర్పడిన ప్రతి చర్య. ఆ పాపం యొక్క ఫలితాన్ని అతగాడుఅనుభవించాల్సిందే. కాని అలా అతను అనుభవించాల్సిన "పాపాన్ని' ఏదో పూజలు, ఏదేదో దైవ ప్రార్ధనలు, ఏవేవో దైవ దర్శనాలు, ఏవేవో పుణ్యక్షేత్ర సందర్శన తొలగిస్తాయని మనిషి భావిస్తే అది కేవలం భ్రమగానే మిగిలిపోతుంది.

కష్టపడి పైసాపైసా కూడబెట్టి సరియైన తిండి తిన, తినక కన్న పిల్లల్ని చదివిస్తే ఆనక ఆ పిల్లలుపెద్దవారై ఉన్నత స్థితి పొంది తన తం&రడి, తల్లిని అనాధ ఆశ్రమాలలో చేరిస్తే అది ఎంతటి ఘోర మహాపాపమో భవిష్యత్తులో వారికి వారి వంశాలకు తెలుస్తుంది. కాని అప్పటికిని ఆ ముసలి తల్లి, తండ్రి పరలోకాలకు వెళ్ళిపోతారు. క్షమాపణ సైతం అడగడానికి ప్రకృతి వారికి అవకాశం ఇవ్వదు. జన్మ ఇచ్చిన విద్యనిచ్చి జీవితాన్ని కలిగించిన తల్లిదండ్రుల ఋణం తీర్చుకోలేనివారు కడకు కడ జీవితంలో భయంకరమైన దైవశాపం పొందక తప్పదు. ఆ దైవశాపం భయంకరంగా ఉంటుందన్న ఆలోచన లేనివారు మాత్రమే తల్లి తండ్రి ఉసురుపొందుతారు. చివరికి ఆ పాపం ఏడు తరాలు ప్రాప్తిస్తుంది. ఆ కోవలోకి చెందినవే కొన్ని వివాహాలు. తల్లి,తండ్రి అనుమతి పొందకుండా జరిగిన వివాహాలు ఆ తదుపరి ఆ తల్లి, తండ్రిల ఉసురులు పొంది చివరకు కష్టాలు పాలైపోతారు. మనిషి హృదయంలో రేగిన బాధలే "ఉసురుగా

తగిలి ఆనక స్థిమితంగా వారిని తీవ్రశజిక్షలకు గురిచేస్తుంది. హైటెక్ కాలం కనుక హైటెక్ పద్ధతిలో జరిగేప్రతి మోసం లేదా పాపపు చర్యల యొక్క తీవ్ర దుష్పరిణామాలనుఎవరూ ఈ భూమిపై నుండి తప్పించుకోలేరు.

ధనం చాలా విలువైనది. అలా అని దానిని అధర్మ మార్గాలలో అనేక ఉసురులతో సంపాదిస్తే అది చివరికి ఎందుకు పనికి రానిదైపోతుంది. పైగా అట్టి సంపాదన మూడుతరం నుండి నాశనమైపోతుంది. దీనికి ఉదాహరణ దుర్యోధన మహారాజు పొందదిన రాజ్యసంపదన. చట్టచివరికి ధర్మమే విషయం పొందుతుంది. అధికారం ఉందనే భావనతో ఆనాడు ఏసు ప్రభువుపై శిక్ష అమలు చేయడానికి ప్రయత్నించిన తదుపరి అక్కడ ఆకస్మికంగా ఉద్భవించిన అగ్నిలావాతో ఆ శిక్షకారకులు ఆ లావాద్రంలో మాడి మసైపోయి రోమన్ సామ్రాజ్యాల పతనం ప్రారంభమైనది. తిరుమల–తిరుపతి పుణ్యక్షేత్రంలో "ధర్మాన్ని ఆచరించండి – ఆ ధర్మమే మిమ్ములను కాపాడుతుంది" అనే సూక్తి వ్రాయబడి ఉన్నది అంటేధర్మం ఎంతటి విశిష్టత లక్షణాన్ని పొంది ఉన్నదో వేరే చెప్పనవసరం లేదు. మనిషి విభిన్న మతాలు, విభిన్న మతాచారాలు ద్వారా ఆ భూమిపై జన్మిస్తూ ఉన్నాడు. కాని చివరకు ఎలాంటి వ్యత్యాసం లేకుండా ఈ భూమి అందరిని తనలో చివరిగా కలుపుకొంటుంది. అధర్మ సంపాదననువాదనలతోను, సాక్ష్యాలతోను ధర్మ సంపాదనగా సరిపెట్టుకొంటే అది తాత్కాలికమే. ఎందుకంటే దైవం తన తీర్పును ఆనక చెబుతుంది. ఆ రోజున మనిషి దైవం కొట్టే దెబ్బ నుండి తప్పించుకోలేడు. ముస్లిం భాషలోని సూక్తి "దైవం కొట్టే దెబ్బకు ముందు శబ్దం వినిపించదు" నిశ్శబ్ధంగా దైవం తనదైన చివరి తీర్పును చెబుతాడు. దీనినే ఫైనల్ జడ్జిమెంట్ అందురు. మనిషి అధర&మంగాను, ఉసుర్లుతోను సంపాదించిన హిమాలయాలంత పాపపు స్థిరాస్తులు మూడవ తరం నుండి కరగడం ప్రారంభమై చివరకు మహా సముద్రంలో కలిసిపోతాయి. అలాంటి విషయజ్ఞానము లేనివారు తప్పదు, పాపపు మార్గాలలోను, అధర్మ మార్గాలలోను, కొండంత ఆస్తులను కూడబెట్టి లోఓలప ఉబ్బితబ్బిబ్బు అయిపోతుంటారు. భగవంతుని ముందుర వాద, ప్రతివాదనలు ఉండవు. దొంగతనం, అన్యాయం, ఉసురు, సంపాదనలు, హత&యలు మున్నగు పాపపు పనులుచేసేవారు వారివారి చర్యలను గొప్పగా సమర్ధించుకొంటూ, అనేక దైవ పనులు, పుణ్యక్షేత్ర సందర్శనలు చేస్తుంటారు. పుణ్యక్షేత్రాలంటే చేసిన పాపాలను కడుగుకొనే పాపపు క్షేత్రాలు కాదు. పుణ్యక్షేత్ర సందర్శన అంటే మనిషి దైవజ్ఞానం పొందే పరమ పుణ్యక్షేత్రాలని అర్థం. అబద్ధాలతోను, పిడి వాదనలతోను, దొంగ సాక్ష్యాలతోను ఒక మనిషి సాటి మనిషిని నమ్మింపజేయగలడే గాని ఆ దైవశక్తి సంపన్నుడైన దైవాన్ని మాత్రం కాదు. ఆ దివ్యశక్తి సర్వత్రా, సర్వేషు సర్వకాలలోను కలదు అనేది ఆనాటి ఋషీశ్వరుల ఉవాచ ఇదే విశ్వజీనయ సత్యం

సర్వేజనా సుఖినోభవంతు